అర్హులకు ఇందిరమ్మ ఇల్లు

- కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర
- ఓసీపీ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

3 లో

www.aksharadarbar.com

సోమవారం 11, మార్చి 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :36 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

- ఒక్కొక్కరుగా హస్తం బాట..
- బీఆర్ ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తి..
- గులాబీలో ప్రాధాన్యం లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ లోకి..
- పార్టీని వీడిన మాజీ ఎంపీ సీతారాంనాయక్..
- కాంగ్రెస్ లో చేరేందుకు సీనియర్ నేత నూకల ముహూర్తం ఖరారు..
- కాంగ్రెస్ లో చేరిన మార్నేని రవీందర్ దంపతులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖాళీ అవుతున్న కారు..

వివరాలు 4వ పేజీలో..



రామసహాయం సురేందర్ రెడ్డితో కలిసి మాట్లాడుతున్న నూకల నరేష్ రెడ్డి

కారులో.. కుదుపులు..!

కారు వేగానికి బ్రేక్ పడింది. కారులో కుదుపులో మొదలు కావడంతో ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పటిష్టత రోజురోజుకూ దిగజారిపోతోంది. దీంతో తిరుగులేని పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. బీఆర్ ఎస్ నాయకులు ఓటమి పాలు కావడం.. జిల్లా నాయకులు కనిపించకపోవడంతో ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఓటమి పాలైన అభ్యర్థులెవరూ కార్యకర్తలకు అందుబాటులోకి రాకపోవడం.. పార్టీ పటిష్టతకు, కేడర్ లో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేయకపోవడం, బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నదానిపై స్పష్టత లేకపోవడం.. అధిష్ఠానం కూడా ఓటమిపై ఆత్మపరిశీలన చేసుకోకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకత్వం భవిష్యత్ కోసం కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా ఉమ్మడి జిల్లా నుంచి మరికొంతమంది కాంగ్రెస్ లో చేరగా.. మరికొందరు పార్టీ మారేందుకు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. — అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

నేడు పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సదస్సు

- మహిళలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు
- హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

4 లో

రాణాలో బర్త్ డే వేడుకలపై సీరియస్

- ఎస్సైపై బదిలీ వేటు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

3 లో

మహిళల పేర ఇందిరమ్మ ఇల్లు..

- రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు...
- ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2వ పేజీలో..

సోమవారం
11.03.2024
వరంగల్
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

యాదగిరి గుట్ట లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మహిళల పేర ఇందిరమ్మ ఇల్లు..

- రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు...
- డబుల్ బెడ్రూంలు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇండ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి..
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...
- ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, భద్రాచలం: రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయనఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పదిమందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్లు వేస్తూ, తియ్య తియ్యని మాటలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడ ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీ నాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

92 రోజుల్లోనే..

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండరును రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేక పోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

భద్రాచలం రిటైనింగ్ వాల్ కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్ పార్టీకి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. 2014, 18తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏపీలో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో సీఎం పూజలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం
11.03.2024

లబ్దిదారులకు పట్టాలు ఇస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కేటీకే ఓసీ-3 ప్రాజెక్టు

భూనిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం
- కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర
- ఓసీపీ నిర్వాసితులకు ఇళ్లస్థలాల పట్టాల పంపిణీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థ కేటీకే ఓసీ-3 ప్రాజెక్టు ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం ఘనపురం మండలం రామప్పకాలనీలో ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన నగరంపల్లి భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు చెప్పారు. నగరంపల్లిలో వైద్య కళాశాల, ఆయుష్ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు కాను న్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గా నికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు ప్రజలను మోసాలకు గురిచే సినట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం 84 మంది లబ్దిదారులకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలను అందచేశామని, ఎవరైనా అర్హులు మిగిలిపోతే తగిన ఆధారాలతో దరఖాస్తు చేస్తే ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో భాస్కర్ తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం అప్పులు చేశాం..

- ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలి
- లేకుంటే ఆత్మహత్యలే శరణ్యం..
- మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు

ఊర రవీందర్ రావు

అక్షర దర్బార్, పరకాల : గ్రామాభి వృద్ధికి అప్పులు చేసి నిధులు సమ కూర్చామని, గత ఐదేళ్లగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకున్నా సొంత నిధులు ఖర్చుపెట్టి గ్రామాభివృద్ధికి పాటుప డ్డామని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు అన్నారు. మా గ్రామం బాగుండాలి, అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో ఎంతటి విప త్కరమైన పరిస్థితులైన ఎదుర్కొని పని చేశామని, కానీ ఇప్పటికీ పూర్తి చేసిన నూతన పంచాయతీ భవనం నిధులు, మనఊరు-మనబడి, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పూర్తిచేసిన పనులకు సుమారు రూ. 50 లక్షల వరకు నిధులను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో అభివృద్ధి కోసం తెచ్చిపెట్టిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇ బ్బందులు పడుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పంచాయతీ సర్పంచుల ఆర్థిక కష్టాలపై శాసనసభలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా మాట్లాడలేదని వాపోయారు. కొత్త ప్రభుత్వం కూడా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తోందని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామ పంచాయతీల పెం డింగ్ బిల్లులను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి : ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండ లంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వ ర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు, నర్సంపేట ఎస్టీ సెల్ అధ్యక్షుడు నూనావత్ జయరాం, మండల ఉపాధ్యక్షుడు లోనే శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొమ్ము లక్ష్మయ్య, రమేష్, గ్రామ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య, రాజేశ్వర చారి, నాయకులు కడప బుచ్చయ్య, వెలకొండ కొమురయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డీసీపీపై చర్యలు తీసుకోవాలి

- జర్నలిస్టుల నిరసన ర్యాలీ
- సీపీకి వినతి పత్రం అందజేత

సీపీకి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ ఎన్ఎస్ఎం క్లబ్ వద్ద ఆదివారం జరిగిన రాష్ట్ర మంత్రుల కార్యక్రమం కవరేజీకి వెళ్లిన జర్నలి స్టులపై వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ అబ్దుల్ బారీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరస నగా సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, జర్నలిస్టు యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ప్రెస్ క్లబ్ నుంచి జర్నలి స్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి కమిషనరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. సీపీ అంబర్ కిషోర్ ఝూను కలిసి డీసీపీపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులు, పోలీసులు కలిసి పనిచేయాలని, ఎవరు నిబంధనలను అతి క్రమించినా ఇబ్బందిగా ఉంటుందని సీపీ తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, నేతలు గాడిపెల్లి మధు, బీఆర్ లెనిన్, కేశవమూర్తి, పిన్నా శివకుమార్, కక్కెర్ల అనిల్, రంగనాథ్, రాంచందర్, దుర్గాప్రసాద్, తోట సుధాకర్, పెద్దిష్, కృష్ణమోహన్, అమర్, కంకణాల సంతోష్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, బుధిగె శ్రీను, అశోక్, వేణు, తిరుపతి పాల్గొన్నారు. అనంతరం ఇంతేజార్గంజ్పోలీస్స్టేషన్లో బాధితులు నితీష్, శ్యాం, అజయ్వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం కాటారం మండలం బీఎల్ఎం గార్డెన్స్ లో నిర్వ హించిన మెగా జాబ్ మేళాలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్పీ కిరణ్ ఖరె మాట్లాడుతూ మారు మూల ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు మెగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషమని చెప్పారు. అనంతరం ఉద్యోగ నియామకపత్రాలను అంద జేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

రాణాలో బర్త్ డే వేడుకలపై సీరియస్

- ఎస్సైపై బదిలీ వేటు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: పోలీస్ స్టేషన్ లో ఓ ప్రైవేటు వ్యక్తి బర్త్ డే వేడుకలు నిర్వహించడం, ఆ వేడుకలు ఎస్సై సమక్షంలోనే జరగడాన్ని పోలీస్ ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. విచారణ జరిపి ఎస్సైపై బదిలీ వేటు వేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పల్లి పోలీస్ స్టేషన్ లో ఈనెల 4న ఓ ప్రైవేట్ వ్యక్తి బర్త్ డే వేడుకలు జరగడం, అదేరోజు మొదట 'రాణాలో బర్త్ డే వేడుకలు' శీర్షికన 'అక్షర దర్బార్' పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. పోలీసు స్టేషన్ లో ఒక రౌడీషీటర్ జన్మదిన వేడుకలు జరిగాయని, స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ ఆ వేడుకల్లో పాల్గొన్నారని తమ దృష్టికి రావడంతో భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే విచారణకు ఆదేశిం చారు. నివేదిక అందగానే ఎస్సై మాధవ్ గౌడ్ను ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీకి అటాచ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మాధవ్ గౌడ్ స్థానంలో మొగుళ్లపల్లి ఎస్సైగా అశోక్ నియమితులయ్యారు.

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అనివార్య కారణాల వల్ల వివిధ కేసుల్లో చిక్కుకొని సతమతమవుతున్న వారి కోసం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి అన్నారు. ఈనెల 16న లోక్ అదాలత్ నిర్వ హిస్తున్నట్లు ఆయన వివరించారు. భార్య భర్తల మధ్య వచ్చే తగాదా లను పెద్దవి చేసుకోకూడదని, కోర్టులకు ఎక్కి విడాకులు తీసుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదని అన్నారు.

ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలి

మానుకోట కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అక్షర దర్బార్, మహబూబాబాద్: మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదే శించారు.సోమవారం మహబూబాబాద్ ఐడీవోసీ లోని సమావేశ మందిరంలో రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలు ఎన్నికల విభాగాల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఆదాయ, ఖర్చుల వివరాలు, సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, తదితర విభాగాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రోజువారి ఖర్చుల నివేదిక వివరా లను అధికారులు పక్కాగా రికార్డు చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, డిప్యూటీ సీఈవో నర్సయ్య, డీసీవో సురేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్, ఈడీఎం పాల్గొన్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కారులో కుదుపులు..!

- ఒక్కొక్కరుగా హస్తం బాట..
- బీఆర్ ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తి..
- గులాబీలో ప్రాధాన్యం లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ లోకి..
- పార్టీని వీడిన మాజీ సీతారాంనాయక్..
- కాంగ్రెస్ లో చేరేందుకు సీనియర్ నేత నూకల ముహుర్తం ఖరారు..
- కాంగ్రెస్ లో చేరిన మార్నేని రవీందర్ దంపతులు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖాళీ అవుతున్న కారు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : కారు వేగానికి బ్రేక్ పడింది. కారులో కుదుపుల్ మొదలు కావడంతో ఒక్కొక్కరుగా కారు కాంగ్రెస్, బీజేపీ గూటికి చేరుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ పటిష్టత రోజురోజుకూ దిగజారిపోతోంది. దీంతో తిరుగులేని పార్టీగా అవతరించిన బీఆర్ ఎస్ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు అన్ని నియోజకవర్గాల నుంచి ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కారు దిగి కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఉన్నాయి. ఆయా జిల్లాల బీఆర్ ఎస్ అధ్యక్షులు పార్టీ నుంచి వెళ్తున్న వారిని నిలువరించకపోవడం విశేషం..

క్యాడర్ లో నిస్తేజం..

బీఆర్ ఎస్ నాయకులు ఓటమి పాలు కావడం.. అధిష్ఠానం పట్టించుకోకపోవడం.. జిల్లా నాయకులు కనిపించకపోవడం వెరసి క్యాడర్ లో తీవ్ర అసంతృప్తి పెరిగిపోయింది. దీంతో ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఓటమి పాలైన అభ్యర్థులెవరూ కార్యకర్తలకు అందుబాటులోకి రాకపోవడం.. పార్టీ పటిష్టతకు, కేడర్ లో ఆత్మస్థైర్యం నింపే ప్రయత్నం చేకపోవడం, బీఆర్ఎస్ భవిష్యత్ కార్యాచరణ ఏంటన్నదానిపై స్పష్టత లేకపోవడం.. అధిష్ఠానం కూడా ఓటమిపై ఆత్మపరిశీలన చేసుకోకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకత్వం భవిష్యత్ కోసం కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా ఉమ్మడి జిల్లా నుంచి మరికొంత మంది సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా.. మరికొందరు పార్టీ మారేందుకు రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.

నూకల చేరికకు ముహుర్తం ఫిక్స్.. ?

మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెంలో ఇటీవల బీఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి తన అనుచరులతో ఓ తోటలో సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కొన్నేళ్లుగా బీఆర్ ఎస్ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తే కనీసం గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం అదే గ్రామంలో గంగాభవాని తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామసహాయం సురేందర్ రెడ్డి హాజరు కావడం ప్రాధ్యానత సంతరించుకున్నది. ఆయనతోపాటు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ హాజరయ్యారు. అయితే, ఆర్ఎస్ గ్రామానికి వచ్చారని తెలిసి కాంగ్రెస్ శ్రేణులతోపాటు మహబూబాబాద్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వచ్చి ఆయనను కలవడం చర్చానీయాంశంగా మారింది. ఇప్పటికే మాజీ ఎంపీ సీతారాం నాయక్ బీజేపీలో చేరగా.. నూకల నరేష్ రెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు ముహుర్తం కూడా ఖరార్ అయ్యింది. ఆయనతోపాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రధాన అనుచరుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి చేరునున్నారు. అయితే నూకల చేరికతో దాదాపు ఈ జిల్లాలో కూడా గులాబీ పార్టీ ఖాళీ అయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

వర్ధన్నపేట కారులో కంగారు..

గతంలో వర్ధన్నపేటలో బీఆర్ ఎస్ పార్టీ బలంగా ఉండేది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ చిత్తుచిత్తుగా ఓడిపోయారు. అయితే, వరంగల్ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షుడు అరూరి రమేశ్ ఇటీవల పార్టీ వ్యవహారాల్లో అంటీముంటనట్లు ఉంటున్నారు. దీంతో క్యాడర్ అంతా కాంగ్రెస్ లోకి వెళ్తున్నది. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్, ఆయన భార్య ఐనవోలు ఎంపీపీ మధుమతి కాంగ్రెస్ లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. అంతకు ముందు వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణ, ఇద్దరు కౌన్సిలర్లు, హసనపర్తి ఎంపీపీ, ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, గ్రేటర్ పరిధిలోని మూడో డివిజన్ కార్పొరేటర్ శివాణి, ఇల్లెందు మార్కెట్ చైర్మన్, ఆత్మకమిటీ చైర్మన్ తోపాటు పలు గ్రామాల నుంచి సర్పంచ్, ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరారు. దీంతో దాదాపుగా వర్ధన్నపేట కారు ఖాళీ అయినట్లేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకప్పుడు వర్ధన్నపేటకారు కంచుకోట కాగా.. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద డ్యామేజీ కావడంతో ఇప్పుడు షెడ్డుకే పరిమితం కావాల్సి వస్తుంది. కారు స్టీరింగ్ ఒక్క డ్రైవర్ చేతిలోనే ఉండగా.. ఆయన కారును రిపేరు చేసి రోడ్డెక్కించాలా..? లేక షెడ్డులోనే వదిలేసి తన దారి చూసుకుంటారా.. అనేది తెలియాలంటే మరికొంత కాలం వేచిచూడాల్సిందే..

లబ్ధిదారులకు ఆటో ట్రాలీలను అందజేస్తున్న ఎమ్మెల్యే

మత్స్యకారులకు ఆటో ట్రాలీల పంపిణీ..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పనకు ఆటో ట్రాలీలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయంలో మత్స్య శాఖ అధ్వర్యంలో పీఎం మత్స్య సంపద యోజన కింద 22 మంది లబ్దిదారులకు రూ.73.52లక్షల విలువైన ఆటోట్రాలీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, ఆర్డీవో మంగిలాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి సింగరేణి కృషి

జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) జి.దేవేందర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి కాలరీస్ కంపెనీ మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని జనరల్ మేనేజర్ మార్కెటింగ్ జి.దేవేందర్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ప్రసంగించారు. సింగరేణిలో మహిళల ఆర్థిక స్వావలంబనకు సింగరేణి సేవాసమితి ద్వారా ఇరవై ఏళ్లుగా 15 వేల మందికి అనేక వృత్తి శిక్షణలను ఉచితంగా అందించామని తెలిపారు. సింగరేణి నిర్వహించే ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు సాధించారని వివరించారు. అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్వీ రాజశేఖర్ రావు మహిళా దినోత్సవ ప్రాధాన్యత గురించి, సింగరేణిలో మహిళల అభ్యున్నతికి తీసుకున్న చర్యలు గురించి వివరించారు. అనంతరం మహిళలకు వివిధ క్రీడా, సాంస్కృతిక విభాగాల్లో పోటీలు నిర్వహించగా సేవా నాయకురాలు స్వరూప దేవేందర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాకవి జయరాజ్, పర్సిల మోజెస్, లక్ష్మీ ప్రియ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎస్.భాస్కర్ పాల్గొన్నారు.

కొండాపూర్ భూనిర్వాసులకు

మెరుగైన పరిహారం అందజేస్తాం

కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కేటీకే ఉపరితల గని –3 విస్తరణలో భూములు కోల్పోతున్న గణపురం మండలం, కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఓసీ నిర్వాసితులకు పరిహారం అందించే అంశంపై ప్రాజెక్టు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూములకు, ఇంటి స్థలాలకు, వ్యవసాయ భూముల్లో ఉన్న స్ట్రక్చర్స్ కు పరిహారం చెల్లించబడుతుందని చెప్పారు. గ్రామంలో వ్యవసాయ భూములకు, ఇంటి స్థలాలకు ధర నిర్ణయించడానికి చర్చా వేదిక నిర్వహిస్తామని చెప్పారు. అభ్యంతరాలను గ్రామసభల్లో లిఖిత పూర్వకంగా అందచేయాలని పేర్కొన్నారు. ప్యాకేజీతో పాటు నిర్వాసితులకు ఇంటి స్థలం మంజూరు చేస్తామని చెప్పారు. భూసేకరణ ప్రక్రియలో దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. మరో 15 రోజుల్లో డిక్లరేషన్ చేస్తామని చెప్పారు. భూమికి తగినట్లు పరిహారం అందచేస్తామని, ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. మే నెలాఖరు వరకు ప్రక్రియ పూర్తి చేయుటకు ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, కమిటీ సభ్యులు ఐనగాల పద్మ, ఎడ్ల యాకలక్ష్మి, ఎడ్ల ఓదెమ్మ, క్రాంతికుమార్, ఘనపురం ఎంపీడీవో భాస్కర్, మోతే కరుణాకర్, సుంకరి సుధాకర్, సింగరేణి జీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సదస్సు

ఏర్పాట్లపై హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

అక్షర దర్బార్, హనుమకొండ: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మంగళవారం జరిగే మహిళా సదస్సుకు జిల్లా నుండి మహిళలు వెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్డీవీ, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో మహిళా సదస్సు విజయవంతం, ప్రజా పాలన సేవా కేంద్రాల నివేదిక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మహిళా సదస్సుకు మహిళలు వెళ్లేందుకు బస్సులతోపాటు అల్పాహారం, భోజన, ఇతర వసతులను అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా నుండి పన్నెండు వందల మంది మహిళలు సభకు వెళ్తున్నారని, ఇబ్బంది లేకుండా అధికారులు చూసుకోవాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తుల వివరాలను ఎంపీడీవోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను డీఆర్డీవో నాగజ్యోతి వివరించారు. బస్సులో ఏపీఎం లైజన్ అధికారిగా ఉంటారని, అసిస్టెంట్ లైజన్ అధికారి, ఒక పోలీస్ పర్సన్ ఉంటారని అన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో లక్ష్మి రమాకాంత్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.